http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

శుక్రవారం 20 జూన్ 2025

పేజీలు : 5    వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

# కలహాల కమలం?



- ముందుకు సాగని కార్యాచరణ
- అధికార పీఠాన్ని దక్కించుకోవడమే టార్గెట్‌గా అడుగులు వేస్తున్న కమలదళం వ్యూహాలు అంతగా వర్కౌట్ అవ్వడం లేదా?
- కొత్త కొత్త కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లాలన్న ఆలోచనలు..
- కార్యరూపం దాల్చడంలో ఎదురు దెబ్బలు తగులుతున్నాయా?
- అందుకే ఇప్పుడు కాషాయ నేతలు సరికొత్త స్ట్రాటజీతో ప్రజల ముందుకు వస్తున్నారా?

హైదరాబాద్

తెలంగాణలో అధికార పీఠాన్ని దక్కించుకోవడమే టార్గెట్‌గా అడుగులు వేస్తున్న కమలదళం వ్యూహాలు అంతగా వర్కౌట్ అవ్వడం లేదా? కొత్త కొత్త కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లాలన్న ఆలోచనలు.. కార్యరూపం దాల్చడంలో ఎదురు దెబ్బలు తగులుతున్నాయా? అందుకే ఇప్పుడు కాషాయ నేతలు సరికొత్త స్ట్రాటజీతో ప్రజల ముందుకు వస్తున్నారా? అసలు తెలంగాణ బీజేపీలో ఏం జరుగుతుందో చూద్దాం. ప్రతి రోజు ప్రజలకు అందుబాటులో ఒక ప్రజా ప్రతినిధి. పులిని చూసి ఇంకేదో వాత పెట్టుకున్నట్టు ఉంది ప్రస్తుత బీజేపీ వ్యవహారం.. బీజేపీ భరోసా పేరుతో ప్రజలకు అండగా నిలవాలని.. ప్రజల నుంచి వారి సమస్యలపై ఫిర్యాదులు తీసుకోవడం మొదలుపెట్టింది. రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ప్రతి రోజు ఒక ప్రజా ప్రతినిధి ప్రజలకు అందుబాటులో ఉంటూ.. ప్రజల నుంచి ఫిర్యాదులు సేకరించడం ప్రారంభించారు. దీనికి తగ్గట్టుగానే ఆ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రజలకు అందుబాటులో



## 15 రోజుల్లోగా ఓటర్ ఐడీ కార్డుల డెలివరీ

- కార్డు(ఎపిక్)ను ఓటర్లకు చేరవేసే విషయంలో ఎన్నికల సంఘం కీలక నిర్ణయం
- ప్రస్తుతం ఈ కార్డుల డెలివరీకి నెల రోజులకుపైగా సమయం
- నూతన ప్రామాణిక నియమావళిని ఎన్నికల సంఘం రూపొందించింది.

# బనకచర్లను అడ్డుకోండి

- తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధంగా ప్రాజెక్టు ప్రతిపాదన
- జీడబ్ల్యూడీటీ, రాష్ట్ర పునర్విభజన చట్టం ఉల్లంఘనలకు పాల్పడుతున్న ఆంధ్రప్రదేశ్
- గోదావరిలో 1000, కృష్ణాలో 500 టీఎంసీల జలాల వినియోగానికి బ్లాంకెట్ ఎన్‌వోసీ ఇవ్వండి
- తొలి నుంచి కూడా గోదావరి - బనకచర్ల ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకిస్తూ వస్తోంది
- బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం జరిగితే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుంది
- కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌ను



న్యూఢిల్లీ

ఢిల్లీ కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం భేటీ అయ్యారు. గోదావరి బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్‌పై ఫిర్యాదు చేయనున్నారు. బనకచర్ల విషయంలో ఏపీ ప్రభుత్వం ముందుకు వెళ్లకుండా కట్టడి చేయాలని అని కోరనున్నారు. గోదావరి - బనకచర్ల లింకు ప్రాజెక్టుకు సంబంధించిన ఫీజుబులిటీ రిపోర్టును తక్షణమే తిరస్కరించాల్సిందిగా కేంద్ర మంత్రికి మంత్రి ఉత్తమ్ లేఖ రాసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ అడ్డుకోవడంతో పాటు ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్లు నిలువరించాలని కేంద్రానికి తెలంగాణ సీఎం, మంత్రి ఉత్తమ్ విజ్ఞప్తి చేయనున్నారు. ఈ సమావేశానికి తెలంగాణ అధికారులు, ఎంపీలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా - మిగతా3లో




## నీళ్ల విషయంలో రేవంత్‌రెడ్డికి బాధ్యతలేదు

- తెలంగాణకు ద్రోహం చేస్తోన్న రేవంత్‌రెడ్డిని ఏం చేసినా తప్పు లేదు
- తెలంగాణకు నీళ్ల విషయంలో రేవంత్‌రెడ్డిది బాధ్యతారాహిత్యమే
- రేవంత్‌రెడ్డి లెక్క తాము అడ్డదారిలో రాలేదు.. ఉద్యమం నుంచి వచ్చిన వాళ్లం
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు ద్రోహం చేస్తోన్న రేవంత్‌రెడ్డిని ఏం చేసినా తప్పు లేదని అన్నారు. తెలంగాణకు నీళ్ల - మిగతా3లో



## ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి

- కేంద్ర మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు
- అటువంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవు
- మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలు
- మన భాషలే లేకుంటే మనం నిజమైన భారతీయులుగా ఉండలేం.

## రాహుల్ ఒత్తిడితోనే



- రాబోయే తరానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ దిక్సూచి
- రాహుల్‌గాంధీ ఆలోచన మేరకే కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి సర్వారు కులగణన చేసింది
- మంత్రి పొన్నం ప్రభాకర్



## ఐటీ ఉద్యోగుల నెత్తిన మరో పిడుగు?!

- త్వరలో ఐటీ రంగంలో పనిగంటలు పెరుగుతున్నట్లు తెలుస్తోంది
- ఆ దిశగా సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియా బెంగళూరులో తొలి అడుగు
- ఐటీ సెక్టార్‌లో పని గంటలను పెంచే యోచనలో కర్ణాటక ప్రభుత్వం?

## సాగు యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా

- ఐదు ఎకరాల వరకు ఉన్న 4.43లక్షల వేల మందికి రైతుభరోసా నిధులు జమ
- రాష్ట్రవ్యాప్తంగా 19.82 లక్షల ఎకరాలకు రూ.1,189.43 కోట్లు జమ
- ఎకరాలతో సంబంధం లేకుండా సాగు యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా సాయం
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



హైదరాబాద్

అన్నదాతల ఖాతాల్లో రైతుభరోసా నిధుల జమ కొనసాగుతోంది. ఇవాళ ఐదు ఎకరాల వరకు ఉన్న 4.43లక్షల వేల మందికి రైతుభరోసా నిధులు జమ చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 19.82 లక్షల ఎకరాలకు రూ.1,189.43 కోట్లు ఇవాళ జమ చేసినట్లు చెప్పారు. తొమ్మిది రోజుల్లో అర్హులైన రైతులందరికీ రైతుభరోసా వేసే లక్ష్యంతో నిధులు విడుదల చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఇప్పటి వరకు 62




## అమెరికా వీసా ఓ 'ప్రివిలేజీ' మాత్రమే.. 'హక్కు' కాదు

- ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే ఆ వీసాను రద్దు చేసే అవకాశం
- భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం స్పష్టం చేసింది.
- స్టూడెంట్ లేదా పర్యటక వీసాపై వెళ్లేవారు మాదకద్రవ్యాలు తీసుకోవడం లేదా అమెరికా చట్టాలను ఉల్లంఘిస్తే భవిష్యత్తులో అమెరికా వీసాకు

# బనకచర్లను అడ్డుకోండి

-మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు ప్రీ ఫీజుబిలిటీ రిపోర్ట్‌ను తిరస్కరించాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్-1980 (జీడబ్ల్యూడీటీ), ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014లకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రికి వారు తెలియజేశారు. ఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఆ శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ, ఇతర ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం సమావేశమయ్యారు. బనకచర్ల ప్రాజెక్టు అనుమతుల విషయంలో కేంద్ర ఆర్థిక శాఖ, పర్యావరణ శాఖ వ్యవహరిస్తున్న తీరుతో తెలంగాణ ప్రజలు, రైతుల్లో ఆందోళనలు నెలకొన్నాయని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. గోదావరి వరద జలాల ఆధారంగా బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదిస్తున్నామని ఏపీ చెబుతోందని.. జీడబ్ల్యూడీటీ-1980లో వరద జలాలు, మిగులు జలాల ప్రస్తావనే లేదన్నారు. 2014 ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏ రాష్ట్రంలోనైనా నూతన ప్రాజెక్ట్ నిర్మించాలనుకుంటే ముందు ఆ నదీ యాజమాన్య బోర్డు, కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), జల్‌శక్తి మంత్రి అధ్యక్షతన రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉండే ఎపెక్స్ కౌన్సిల్‌లో చర్చించి అనుమతి పొందాలని.. బనకచర్ల విషయంలో ఏపీ వీటన్నింటిని ఉల్లంఘిస్తోందని కేంద్ర మంత్రికి తెలియజేశారు. బనకచర్ల విషయంలో ఏ నిబంధనలు పాటించని ఆంధ్రప్రదేశ్ వరద జలాల ఆధారంగా ప్రాజెక్ట్ చేపడుతున్నామని చెబుతుండడం తీవ్ర అభ్యంతరకరమని జల్ శక్తి మంత్రితో సీఎం పేర్కొన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, జల్‌శక్తి మంత్రిత్వ శాఖ తక్షణమే జోక్యం చేసుకొని బనకచర్ల ప్రాజెక్ట్ ముందుకెళ్లకుండా చూడాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

సీడబ్ల్యూసీ పరిధిలోని సాంకేతిక సలహా మండలి నుంచి అనుమతులు పొందకుండానే వరద జలాల పేరుతో పోలవరం కింద పురుషోత్తపట్నం, వెంకటనగరం, పట్టిసీమ, చింతలపూడి ఎత్తిపోతల పథకాలను ఏపీ చేపట్టిందని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలియజేశారు. జీడబ్ల్యూడీటీ-1980 నిబంధనల ప్రకారం పోలవరం డిజైన్లు మార్పు చేసిందని, పర్యావరణ అనుమతులకు విరుద్ధంగా పనులు చేపడుతోందని.. తాము అభ్యంతరాలు లేవనెత్తినా పనులు



మాత్రం కొనసాగిస్తూనే ఉందని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం వివరించారు. జాతీయప్రాజెక్టు అయిన పోలవరం విషయంలో ఎటువంటి నిబంధనలు ఉల్లంఘించకుండా కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. గోదావరిలో వరద జలాలున్నాయని నిజంగా ఏపీ భావిస్తుంటే పోలవరం-బనకచర్లకు బదులు కేంద్రం నిధులు ఇచ్చే ఇచ్చంపల్లి-నాగార్జున సాగర్ అనుసంధానం ద్వారా పెన్నా బేసిన్‌కు నీళ్లు తీసుకెళ్లే విషయంలో చర్చకు తాము సిద్ధమని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి తెలిపారు. కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్-2 తీర్పు త్వరగా వెలువడేలా చూడాలని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో తాము ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీపడబోమని, అన్ని వేదికల ద్వారా సమస్యలు సామరస్యపూర్వకంగా పరిష్కారానికి ప్రయత్నిస్తామని సీఎం కేంద్ర మంత్రి పాటిల్ కు తెలియజేశారు. కేంద్ర స్పందన అనుకూలంగా లేకపోతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని కేంద్ర మంత్రికి సీఎం స్పష్టం చేశారు.

### మేం 1500 టీఎంసీలకు వాడుకునేలా అనుమతులు ఇవ్వండి....

తెలంగాణకు గోదావరి నదిలో 1000 టీఎంసీలు, కృష్ణా నదిలో 500 టీఎంసీలు మొత్తంగా 1500 టీఎంసీల నీటి వినియోగానికి కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) జారీ చేయాలని, దానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. 1500 టీఎంసీల నీటితో కోటిన్నర ఎకరాలకు నీరు అందుతుందని.. ఆ తర్వాత ఏపీ చేప్టటే ప్రాజెక్టుల అనుమతుల ప్రక్రియను పరిశీలిస్తే తమకు ఎటువంటి అభ్యంతరం లేదన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టులకు అనుమతుల ప్రక్రియలో సత్వరం స్పందిస్తూ తెలంగాణ ప్రాజెక్టుల విషయంలో మాత్రం అలసత్వం ప్రదర్శించడం తగదని జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ వైఖరితో ఇరు రాష్ట్రాల మధ్య పలు అపోహలు, ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయన్నారు. పాలమూరు-రంగారెడ్డి, సమ్మక్క-సారక్క, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతో పాటు అన్ని రకాల అనుమతులు వెంటనే మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. గంగా, యమునా నదుల ప్రక్షాళనకు నిధులిచ్చినట్లే మూసీ పునరుజ్జీవనానికి నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రితో సమావేశం అనంతరం రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. సుదీర్ఘంగా సాగిన సమావేశంలో తమ విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. బనకచర్లకు సంబంధించిన డీపీఆర్ తమకు అందలేదని కేంద్ర మంత్రి తెలిపారని... త్వరలోనే ఎపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, రాష్ట్ర నీటి పారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

## సాగు యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా

-మొదటిపేజీ తరువాయి

రూ.6,404 కోట్లు విడుదల చేసినట్లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఎకరాలతో సంబంధం లేకుండా సాగు యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా సాయం అందిస్తామని చెప్పారు.

## నీళ్ల విషయంలో రేవంత్‌రెడ్డికి బాధ్యతలేదు..

-మొదటిపేజీ తరువాయి

విషయంలో రేవంత్‌రెడ్డిది బాధ్యతారాహిత్యమేనని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి లెక్క తాము అడ్డదారిలో రాలేదు.. ఉద్యమం నుంచి వచ్చిన వాళ్లమని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి ఏపీ బనకచర్ల ప్రాజెక్ట్‌కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆరోపించారు. అఖిలపక్షా ఎంపీల సమావేశం పెట్టింది బనకచర్లను ఆపటానికా, కట్టుకోమని చెప్పటానికా అని ప్రశ్నించారు. గురువారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి హరీష్‌రావు మీడియాతో చిట్‌చాట్ చేశారు. గోదావరిలో 1000, కృష్ణాలో 500 టీఎంసీలు ఇచ్చి మిగిలిన నీటిని ఆంధ్రప్రదేశ్ తీసుకెళ్లమని చెప్పటానికి రేవంత్‌రెడ్డి ఎవరని మాజీ మంత్రి హరీష్‌రావు నిలదీశారు. గోదావరి, కృష్ణా నీళ్లను ఏపీ వాడుకోమని ఎలా చెబుతారని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్‌కి దాసోహం అయ్యారని విమర్శించారు. నల్లమల ఏ జిల్లాల్లో ఉందో కూడా రేవంత్‌రెడ్డికి తెలియదని ఎద్దేవా చేశారు. గోదావరి, కృష్ణా బేసిన్‌ల మీద బేసిక్ నాలెడ్జ్ కూడా రేవంత్‌రెడ్డికి లేదని విమర్శించారు. ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలంగాణ పరువు తీశారని ధ్వజమెత్తారు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందో స్కూల్ పిల్లాడిని అడిగినా చెబుతాడని.. ఈ మాత్రం కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలియదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. బనకచర్ల ఏ బేసిన్‌లో ఉందని రేవంత్‌రెడ్డి అధికారులను అడగటం సిగ్గుచేటని అన్నారు. రేవంత్‌రెడ్డి తేలికగా అబద్దాలు ఆడుతున్నారని ఫైర్ అయ్యారు మాజీ మంత్రి హరీష్‌రావు. ఉద్యమం చేయలేదు కాబట్టే.. రేవంత్‌రెడ్డికి నీటి విలువ తెలియదని మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు. పోతిరెడ్డిపాడుకు వ్యతిరేకంగా ఆరుమంత్రి పదవులకు రాజీనామా చేసిన చరిత్ర తమదని ఉద్ఘాటించారు. జగన్‌తో కేసీఆర్ మాట్లాడిన మాటలను రేవంత్‌రెడ్డి వక్రీకరించారని మండిపడ్డారు. నదీ మార్గం నుంచే నీళ్లు తేవాలని జగన్‌తో కేసీఆర్ చెప్పారని గుర్తుచేశారు. రెండు తెలుగు రాష్ట్రాలకు మేలు జరిగేలా మాట్లాడుకోవాలని మాత్రమే గతంలో కేసీఆర్ అన్నారని తెలిపారు. ఇరు రాష్ట్రాలకు ఉపయోగపడేలా ప్రణాళికలను రచించుకోవాలని మాత్రమే జగన్‌తో కేసీఆర్ చెప్పారని గుర్తుచేశారు. సముద్రంలో కలుస్తున్న 3వేల టీఎంసీల్లో తెలంగాణకు 1950 టీఎంసీలు కావాలని కేసీఆర్ డిమాండ్ చేశారని అన్నారు. సముద్రంలో కలిసే నీటిని ఆంధ్రప్రదేశ్ తీసుకోవాలని కేసీఆర్ ఎక్కడ చెప్పలేదని తేల్చిచెప్పారు మాజీ మంత్రి హరీష్‌రావు. తెలంగాణ అంగీకారం లేకుండా నీటిని తీసుకెళ్తామంటే తాము ఒప్పుకోమని కేసీఆర్ స్పష్టం చేశారని మాజీ మంత్రి హరీష్‌రావు తెలిపారు. వైఎస్ పెట్టిన జలయజ్ఞాన్ని ధనయజ్ఞం అని రేవంత్‌రెడ్డి గతంలో అనలేదా అని ప్రశ్నించారు. 19నెలల్లో ఒక్క ప్రాజెక్ట్ కూడా రేవంత్‌రెడ్డి ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటయ్యాయని ఆరోపించారు. రెండు జాతీయ పార్టీలు బీఆర్‌ఎస్‌ను ఇబ్బంది పెడుతున్నాయని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి వైఫల్యంతోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్ కుప్పకూలిందని ఆక్షేపించారు. తెలంగాణ హక్కుల కోసం చిత్తశుద్ధితో పోరాడితే రేవంత్ ప్రభుత్వానికి సహకరిస్తామని..లేకపోతే రైతుల పక్షాన సుప్రీంకోర్టుకు వెళ్తామని హరీష్‌రావు స్పష్టం చేశారు.

## రాహుల్ ఒత్తిడితోనే కేంద్రం కులగణనకు అంగీకరించింది



**హైదరాబాద్:** రాబోయే తరానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ దిక్సూచి అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆయన ఒత్తిడి మేరకే కేంద్ర ప్రభుత్వం కులగణనకు అంగీకరించి గెజిట్ విడుదల చేసిందని చెప్పారు. రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా గాంధీభవన్‌లో వేడుకలు నిర్వహించారు. మరో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎంపీ అనిల్‌కుమార్‌తో కలిసి పొన్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడారు. రాహుల్‌గాంధీ ఆలోచన మేరకే కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి సర్కారు కులగణన చేసిందని పొన్నం అన్నారు. అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ దేశ ప్రజల కోసం కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీలో మాత్రమే బడుగు, బలహీనవర్గాలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. బలహీనవర్గాలకు చెందిన మంత్రిగా పొన్నం, పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్‌కుమార్ గౌడ్, దళిత మంత్రిగా తాను నిదర్శనమన్నారు. సామాజిక న్యాయంలో భాగంగా సామాన్య కార్యకర్త నుంచి మంత్రినయ్యానని చెప్పారు. మంత్రిగా రాహుల్‌గాంధీ పుట్టినరోజు వేడుకలకు హాజరుకావడం ఆనందంగా ఉందన్నారు.

## నటి రమ్యశ్రీపై దాడి

**హైదరాబాద్ :** టాలీవుడ్ నటి రమ్యశ్రీ, ఆమె సోదరుడిపై హైదరాబాదులో దాడి జరిగింది. సంధ్యా కన్వెన్షన్ పక్కన ఉన్న ఎఫ్సీఐ కాలనీ లేఔట్ కు సంబంధించి హైడ్రా మార్కింగ్ చేయడం వావాదానికి దారితీసింది. హైడ్రా అ ధికారులు మార్కింగ్ చేస్తుండగా వీడియో తీసిన రమ్యశ్రీ, ఆమె సోదరుడు ప్రశాంతపై దాడి జరిగింది. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో రహదారిని అనుకుని ఉన్న ఫర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లేఔట్ లో సంధ్య కన్వెన్షన్ ఆక్రమణలను హైడ్రా అధికారులు నెల రోజుల కిందట తొలగించారు. పర్మిషన్ లేకుండా నిర్మించిన ఒక మినీ హాల్ రెండు షెడ్లు, కొన్ని గదులను హైడ్రా కూల్చివేసింది. అయితే సంధ్య కన్వెన్షన్ ఓనర్ శ్రీధర్ రావు ఎఫ్ సి ఐ లేఔట్ లో రోడ్లు పార్కుల ఆనవాళ్లు లేకుండా చేశారని ప్లాట్ యజమానులు హైడ్రా కమిషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకెళ్లారు. ప్లాట్ యజమానుల వినతి మేరకు శేరిలింగంపల్లి టౌన్ ప్లానింగ్ అధికారులు, హైడ్రా అధికారులు మంగళవారం నాడు ఎఫ్‌సీఐ లేఔట్లలో రహదారుల గుర్తింపు పనులు చేపట్టారు. లైన్లు మార్కింగ్ చేస్తుండగా లేఔట్‌లో ఓ ప్లాట్ యజమాని అయిన రమ్యశ్రీ, ఆమె సోదరుడు ప్రశాంత్‌తో కలిసి తమ ఫోన్లో వీడియో తీశారు. అనంతరం మధ్యాహ్నం లంచ్‌కు వెళ్తున్న సమయంలో రమ్యశ్రీ, ఆమె సోదరుడ్ని కొందరు అడ్డుకున్నారు. వీడియోలు ఎందుకు తీశారంటూ వారి వద్ద ఉన్న ఫోన్ లాక్కునేందుకు చూడగా, అడ్డుకున్న ప్రశాంత్‌ను నిందితులు కొట్టారు. ఏ తప్పు లేకున్నా తమపై దాడి చేసిన సంధ్య కన్వెన్షన్ యజమాని శ్రీధర్‌రావు అనుచరులపై చర్యలు తీసుకోవాలి గచ్చిబౌలి పోలీసులకు నటి రమ్యశ్రీ ఫిర్యాదు చేశారు. వీరి మధ్య గొడవపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. పోలీసులు బందోబస్తు నడుమ అధికారులు లేఔట్ రోడ్ల మార్కింగ్ చేశారని, అధికారుల సమక్షంలో గొడవ జరగలేదని తెలిపారు.

# కలహాల కమలం?

-మొదటిపేజీ తరువాయి

రోజుకొక ప్రజా ప్రతినిధి అందుబాటులో ఉంటున్నారు. ఇక్కడి వరకు అంతా బాగానే ఉంది. కానీ బీజేపీ తల పెట్టిన ఈ కార్యక్రమంపై ఇప్పుడు అనేక విమర్శలు వస్తున్నాయట. గాంధీభవన్ వేదికగా ప్రజలకు అందుబాటులో ఓ మంత్రి. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన మంత్రులతో ముఖాముఖి సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతుంది. ప్రజా సమస్యలను తీర్చేందుకు వారంలో ఓ మంత్రి గాంధీభవన్ వేదికగా ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఫిర్యాదులను స్వీకరిస్తున్నారు. వీలైన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అంతే కాదు తాజా ప్రజాప్రతినిధులతో పాటు, పార్టీ కీలక ప్రతినిధులు సైతం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రేవంత్ సర్కార్ ప్లాన్ చేస్తోంది. మరోవైపు పూలే భవన్ వేదికగా వారంలో రెండు రోజులు అంటే.. మంగళవారం, శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహిస్తూ ప్రజా సమస్యలపై ఫోకస్ చేస్తున్నారు. ఇప్పుడు బీజేపీపై వస్తున్న విమర్శలు ఏంటంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీ చేస్తున్న కార్యక్రమాన్ని.. బీజేపీ కాపీ చేస్తోందని విమర్శిస్తున్నారు ఆ పార్టీ నేతలు. బీజేపీ భరోసాకు ప్రజలే కరువయ్యారనే చర్చ. అంతేకాదు బీజేపీ భరోసాకు ప్రజలే కరువయ్యారనే చర్చ మొదలైందట. ఫిర్యాదులు ఇచ్చేందుకు ప్రజలు బీజేపీ పార్టీ ఆఫీస్ మెట్లు ఎక్కడం లేదనే టాక్ వినిపిస్తోంది. రోజుకొక ప్రతినిధి పార్టీ కార్యాలయానికి చేస్తూ వెళ్తున్నారు. ఎన్ని ఫిర్యాదులు వచ్చాయో చెప్పలేని పరిస్థితుల్లో నాయకత్వం ఉందనే గుసగుసలు వినిపిస్తున్నాయట. తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి రైతులు, కార్మికులు, వివిధ వర్గాల నుంచి వేలాదిగా ఫిర్యాదులు వస్తున్నాయి అంటూ బుకాయింపులు తప్పితే బీజేపీ చేపట్టిన భరోసాలో ప్రజలు, ప్రజా సమస్యలపై ఫిర్యాదులు లేవనే కామెంట్లు ఇటు పొలిటికల్ సర్కిల్లో.. అటు కాంగ్రెస్ సర్కిల్లో వినిపిస్తున్నాయట. రియల్ ఎస్టేట్ దందాలకు సంబంధించిన సెటిల్‌మెంట్ అంశాలే ఎక్కువనే చర్చ. బీజేపీ భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించింది రెండు వారాలు గడుస్తోంది. ఇందులో ప్రజా సమస్యలు కాకుండా రియల్ ఎస్టేట్ దందాలకు సంబంధించిన సెటిల్ మెంట్ అంశాలే ఎక్కువగా వస్తున్నాయనే గుసగుసలు వినిపిస్తున్నాయి. అంతేకాదు గత బీఆర్ఎస్ పార్టీ చేసిన ఆగడాలు మినహాయిస్తే? ప్రజా పాలనపై బీజేపీ తలపెట్టిన భరోసా కార్యక్రమానికి ఎలాంటి ఫిర్యాదులు ఇప్పటి వరకు రాకపోవడం ఆ పార్టీలో చర్చనీయాంశంగా మారిందట. కాంగ్రెస్ పాలనపై పొద్దున లేస్తే దుమ్మెత్తి పోయడమే పనిగా పెట్టుకున్న బీజేపీ నేతలకు ప్రజా పాలనపై క్లారిటీ వచ్చిందనే విమర్శలు కాంగ్రెస్ నుంచి వినిపిస్తున్నాయి. ముగియనున్న జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ గడువు. త్వరలోనే స్థానిక సంస్థల



ఎన్నికలు రాబోతున్నాయి. అంతేకాదు 9 నెలల్లో జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ గడువు కూడా ముగియనుండటంతో బీజేపీ రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ సంస్థాగత బలం పెంచుకోవడానికి వ్యూహాలు పన్నుతోంది. పార్టీ కార్పొరేటర్లు ఉన్న డివిజన్లలో వారిని, కార్పొరేటర్లు లేని చోట డివిజన్ స్థాయి నాయకులు కాస్త ముందు నుంచే ప్రజల్లోకి వెళ్లాలని పార్టీ ఆదేశించినట్లు కాషాయ శ్రేణులు చెబుతున్నాయి. అందుకే కొత్త కొత్త కార్యక్రమాలతో ప్రజల్లో ఉండాలని చూస్తోంది. 2020లో జరిగిన గ్రేటర్ ఎన్నికల్లో 40కి పైగా సీట్లు సాధించిన బీజేపీ, మజ్లిస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా ఎదిగేందుకు వ్యూహం రచిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే హైదరాబాద్ ప్రజలను అకట్టుకునేందుకు జీహెచ్‌ఎంసీ లోకల్ బాడీ ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేసి, హైదరాబాద్‌లో ఎంఐఎంను టార్గెట్ చేస్తూ హిందుత్వ ఎజెండాను సమర్థంగా వినిపించిందని, భవిష్యత్తులో తమకు కావలసిన మైలేజీని పెంచుకుందంటున్నారు. నేతల మధ్య అంతర్గత కుమ్ములాటలే మైనస్. తెలంగాణలో సంస్థాగతంగాపార్టీ బలోపేతమే లక్ష్యంగా కాషాయ పార్టీ అడుగులు వేస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల జోష్‌ను కంటిన్యూ చేయాలనే ఆలోచనలో అధిష్టాన పెద్దలు ప్రణాళికలకు పదును పెడుతున్నారంట. కానీ రాష్ట్ర నేతల వ్యవహారం మాత్రం అందుకు భిన్నంగా కనిపిస్తుండటంతో అధిష్టానం తలలు పట్టుకుంటుందంటున్నారు. పార్టీలో ఉన్న నేతల మధ్య అంతర్గత కుమ్ములాటలు పార్టీ ఎదుగుదలకు మైనస్ అవుతున్నాయనే టాక్ వినిపిస్తోంది. వీటన్నింటిని కవర్ చేస్తూ కొత్త కొత్త కార్యక్రమాలను డిజైన్ చేస్తోంది కమలం పార్టీ. 11 ఏళ్ల పాలనపై ప్రజల్లోకి వెళ్లాలని బీజేపీ భావిస్తోంది. వరుసగా మూడుసార్లు అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ కొట్టడంతో పాటు ఈ 11 ఏళ్లలో తెలంగాణ అభివృద్ధికి కేటాయించిన నిధులు వంటి వివరాలను ప్రజలకు వివరించేందుకు కాషాయ దళం సిద్ధమవుతోంది. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులు, పథకాలపై చర్చలు. వికసిత్ భారత్ లక్ష్యానికి 11 ఏండ్లు అంటూ ప్రజల్లో మమేకం అయ్యేందుకు కసరత్తులు చేస్తున్నారు ఆ పార్టీ నేతలు. మరోవైపు తెలంగాణలో 8 ఎంపీ, 8 ఎమ్మెల్యేలు, 3 ఎమ్మెల్సీ లను కైవసం చేసుకున్న కాషాయా పార్టీ పూర్తి స్థాయిలో రాబోయే సమరానికి గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటుంది. గెలిచిన వారంతా కూడా తమ తమ అసెంబ్లీ, పార్లమెంట్ సెగ్మెంట్ లకు తీసుకొచ్చిన నిధుల వివరాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై దృష్టిసారిస్తున్నారు. అందుకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇటు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలతో పాటు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నా నిధులు, సంక్షేమ పథకాలపై మరిన్ని కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లోకి విస్తృతంగా చొచ్చుకెళ్లి పార్టీకి మైలేజ్ వచ్చేలా ప్లాన్ చేస్తున్నారు. ప్రతి గ్రామానికి ఏమిచ్చాం? ఎంత మేరకు నిధులు కేటాయించామనే వివరాలు వారికి వివరించేలా బీజేపీ ప్రణాళికలు చేపడుతోందనీ పార్టీ వర్గాలు చెప్పుకొస్తున్నాయి. మొత్తానికి ఇటు తెలంగాణలో బీజేపీ భరోసా, అటు 11 ఏళ్ల మోడీ పాలనా భరోసా రాష్ట్ర బీజేపీకి ఏ విధంగా సహకరిస్తాయి అనేది చూడాలి.

# పాఠశాలల తనిఖీ లో అధికారుల నిర్లక్ష్యం

- ప్రైవేట్ స్కూళ్లను తనిఖీలు చేయని మంథని మండల విద్య శాఖ అధికారిణి
- బుక్ స్టాల్స్ తో కుమ్మక్కై పుస్తకాలు అమ్ముతున్న ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు
- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్

**అగ్నిధార న్యూస్ మంథని :** పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని పలు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు మంథనిలో కొన్ని బుక్ స్టాల్స్ తో కుమ్మక్కై నిబంధనలకు విరుద్ధంగా అధిక రేట్లకు పుస్తకాలను విక్రయిస్తూ ఆర్థిక దోపిడికి పాల్పడుతున్నారని అలాంటి ప్రైవేట్ పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించకుండా మంథని మండల విద్యాశాఖ అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. మంథనిలో బస్టాండ్ సమీపంలోని ప్రముఖ ప్రైవేట్ పాఠశాల రంగురంగుల కరపత్రాలు హంగు ఆర్భాటాలతో ఆకర్షించే విధంగా తల్లిదండ్రులను మభ్యపెడుతున్నారని అన్నారు. మంథని మండలం సూరయ్యపల్లి గ్రామంలోని ప్రైవేట్ పాఠశాల అధిక ధరలకు పుస్తకాలను విక్రయిస్తున్నారని కేవలం ఒకటవ తరగతి విద్యార్థికి పాఠ్యపుస్తకాలకు గానూ 1669.90 నోటుబుక్కులకు గాను 585.00 గానూ మొత్తంగా ఒకటవ తరగతికి గాను అక్షరాల రెండు వేల రెండు వందల యాభై నాలుగు రూపాయల తొంభై పైసలు 2254.90 తీసుకుంటూ ఇలా పాఠ్యపుస్తకాలకు నోటుబుక్కులకు కలిపి తరగతి పెరిగిన కొద్దీ అధిక ధరలకు విక్రయిస్తున్నారని అన్నారు.ఆయా ప్రైవేట్ పాఠశాలలో అంత మహిళా టీచర్లే ఉంటారని మహిళా టీచర్లకు తక్కువ జీతభత్యాలు ఇచ్చి ఎక్కువ శ్రమదోపిడి చేస్తున్నారని ఫీజుల విషయంలోనూ ఆ ప్రైవేట్ పాఠశాల అధిక ఫీజులు వసూలు చేస్తుందని అన్నారు.సూరయ్యపల్లి పాత పెట్రోల్ బంకు సమీపంలోని మరొక ప్రైవేట్ పాఠశాల అధిక ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ విద్యార్థులకు మాత్రం సరైన వసతులు కల్పించక ఇరుకు గదుల్లోనే విద్యా బోధన చేస్తున్నారని అన్నారు.నడివీధిలోని ప్రైవేట్ పాఠశాల యాజమన్యం పుస్తకాల అమ్మకానికి ఒక గోధం ఏర్పాటు చేసుకొని పుస్తకాలు అమ్ముతున్నట్టుగా తమకు సమాచారం ఉందన్నారు.ఆ ప్రైవేట్ పాఠశాలలో అర్హత లేని టీచర్లుచే విద్యార్థులకు బోధిస్తున్నారని పాఠశాలలోని కొందరు విద్యార్థులు వారి కుటుంబ పరిస్థితులు సరిగా లేక ఫీజులు కట్టలేని స్థితిలో ప్రభుత్వ పాఠశాలలో చేరినందుకుగాను ఆ విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ఇష్టమైన రీతిలో మాట్లాడారని విద్యార్థులు ఎక్కడైనా చదువుకునే స్వేచ్ఛ ఉందనే విషయాన్ని సదరు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం తెలుసుకోవాలని హెచ్చరించారు.ఈ విధంగా మంథనిలోని మరిన్ని ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలను విక్రయిస్తూ అధిక ఫీజులను వసూలు చేస్తున్నారని పలు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు విద్యా సంస్థలలో లాభార్జనే ధ్యేయంగా విచ్చల విడిగా టై,బెల్టు స్కూల్ యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు సంబంధిత స్టేషనరీ లాంటివి అన్ని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా వ్యాపారం చేస్తున్నారన్నారు. దీనివల్ల విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థిక భారంతో ఇబ్బందులకు గురవుతున్నారని నిబంధనలకు విరుద్ధంగా బుక్ స్టాల్స్ తో కుమ్మక్కై పాఠ్య పుస్తకాలు స్టేషనరీ లాంటివి అమ్ముతున్న మంథనిలోని పలు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులను ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బందెల రాజ్ కుమార్ పాల్గొన్నారు.




# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాహుల్

**జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**క్యాంపు ఆఫీస్ లో ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు**

**జగిత్యాల :** మన ప్రియతమ నేత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, దేశ భవిష్యత్ నాయకులు, లోక్ సభ ఫ్లోర్ లీడర్ రాహుల్ గాంధీయే నని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. గురువారం రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా డా సంజయ్ కుమార్ మాట్లాడుతూ భారత దేశ భవిష్యత్ ఆశా జ్యోతి రాహుల్ గాంధీ అని కొనియాడారు. త్యాగాల కుటుంబం నుండి వచ్చిన నాయకుడు ప్రధాన మంత్రి పదవి చేపట్టే అవకాశం వచ్చినా దేశం కోసం పార్టీ కోసం పనిచేస్తున్నారన్నారు. జిఎస్సారెస్పి ప్రాజెక్ట్ పునాది వేసింది రాహుల్ గాంధీ గారి తాత జవహర్ లాల్ నెహ్రూనన్నారు. దేశంలో ఇందిరమ్మ ఇళ్లు లేని ఊరు లేదన్నారు. ప్రతిపక్ష నాయకుడుగా కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగడుతూ ప్రజల పక్షాన ఎల్లప్పుడు నిలబడి వున్నాడని ఉన్నారు. జగిత్యాల నియోజకవర్గ ప్రజల పక్షాన వారికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువల జ్యోతి లక్ష్మణ్, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, తాజా మాజీ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు ఉన్నారు.

# పదకొండేళ్ల బిజెపి పాలన స్వర్ణయుగం

**2047 కల్లా వికసిత్ భారత్..**

**బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..**

**జగిత్యాల/పెగడపెల్లి :** పదకొండేళ్ల బిజెపి పాలనలో ప్రజా సంక్షేమం,అభివృద్ధి శరవేగంగా దూసుకుపోతున్నాయని నరేంద్రమోదీ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా, సురక్షితంగా ఉన్నారని అందుకే నరేంద్రమోదీ పదకొండేళ్ల పరిపాలన కాలం స్వర్ణయుగం లాంటిదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ పేర్కొన్నారు.గురువారం పెగడపెల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2047కల్లా వికసిత్ భారత్ లక్ష్యంగా మోదీ ప్రభుత్వం పనిచేస్తుందని అందులో భాగంగానే పదకొండేళ్లలో తెలంగాణాకు కేంద్రం నుండి పదకొండు లక్షల కోట్లు నిధులు మంజూరు అయ్యాయని అందులో భాగంగానే ఉపాధి హామీ పథకానికి 32,414 కోట్లు వ్యవసాయ రంగ అభివృద్ధికి 1,345 కోట్లు పన్నుల్లో వాటాకు గాను 1,96,420 కోట్లు, సర్వ శిక్ష అభియాన్ కింద 8,114 కోట్లు అంగన్వాడీలకు 9,172 కోట్లు గిరిజన విశ్వవిద్యాలయానికి 980 కోట్లు కంపా పథకానికి 4,018 కోట్లు పెన్షన్ల కోసం 2,078 కోట్లు 14వ ఆర్థిక సంఘం ద్వారా 8,760 కోట్లు, 15వ ఆర్థిక సంఘం ద్వారా 10,882 కోట్లు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 9,597 కోట్లు స్మార్ట్ సిటీస్ కింద 500 కోట్లు అమృత్ పథకం కింద 3,856 కోట్లు ఎన్టీపీసీకి 10,997 కోట్లు విద్యుత్ రంగ బలోపేతానికి 7,086 కోట్లు, సాగునీటి కోసం 2,436 కోట్లు, జాతీయ రహదారులకు 1,58,000 కోట్లు, రైల్వేల అభివృద్ధికి 34,992 కోట్లు, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనకు 2,672 కోట్లు, జలజీవన్ మిషన్ కింద 1,582 కోట్లు, కిసాన్ సమ్మాన్ నిధికి 10,086 కోట్లు, కనీస మద్దతుధర, ధాన్యం సేకరణకి 1,86,640 కోట్లు, ఎరువుల సబ్సిడీ కోసం 46,000 కోట్లు రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పునరుద్దరణ కొరకు 6,500 కోట్లు, వరంగల్, ఆదిలాబాద్ మెడికల్ కాలేజీలకు 240 కోట్లు, ఆయుష్మాన్ భారత్ కోసం 902 కోట్లు, జాతీయ ఆరోగ్య మిషన్ కింద 6,968 కోట్లు, కరోనా వ్యాక్సిన్ కోసం 1,800 కోట్లు, స్వచ్ఛభారత్ అభియాన్ కింద 4,418 కోట్లు, ప్రధానమంత్రి గరీబు కళ్యాణ్ అన్న యోజన కింద 1,425 కోట్లు, రీజినల్ రింగ్ రోడ్డుకు 20,000 కోట్లు, ముద్ర యోజన పథకానికి 80 వేల కోట్లు, ప్రదానమంత్రి స్వనిదికి 840 కోట్లు ఇలా పదకొండు లక్షల కోట్ల నిధులు తెలంగాణాకు మంజూరు చేస్తే కేంద్రం నుండి నిధులేమి రావడం లేదని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి ఢిల్లీకి పదే పదే వెళ్తున్నారని బిఆర్ఎస్ నాయకులు వ్యంగ్యంగా మాట్లాడినప్పుడు ఇది ఫెడరల్ ప్రభుత్వం అని కేంద్రంతో సఖ్యతగా ఉండడం వల్లే గడిచిన ఏడాదిన్నర కాలంలో లక్ష యాభై వేల కోట్లు నిధులు తెలంగాణా అభివృద్ధికి తేగలిగామని కాంగ్రెస్ ఎంపీలు చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం అన్నారు.తెలంగాణా నుండి పన్నుల రూపంలో కేంద్రానికి వెళ్తున్న నిధులు గురించి మాట్లాడుతున్న ముఖ్యమంత్రి తెలంగాణా బడ్జెట్ లో డెబ్బై శాతానికి పైగా నిధులు ఒక్క హైదరాబాద్ మహానగరం నుండి మాత్రమే వస్తుందని అలాంటప్పుడు వెనుకబడ్డ ఆదిలాబాద్,ఆసిఫాబాద్ జిల్లాలకు నిధుల కేటాయింపు చేయకూడదా అని ప్రశ్నించారు.గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ కట్టడానికే సరిపోతుందని కెసిఆర్ చేసిన అప్పులను దాచిపెట్టిందని మాట్లాడుతున్న రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయకముందు ఒక భాద్యతయుతమైన ఎంపీగా పీసీసీ అధ్యక్షుడిగా ఉండి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి తెలియదనడం సిగ్గుచేటన్నారు.అరవై ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ దేశవ్యాప్తంగా 74 విమానాశ్రయాలు నిర్మిస్తే బిజెపి ప్రభుత్వం 2014 నుండి 2024 వరకు 152, కాంగ్రెస్ హయాంలో 7 ఎయిమ్స్ ఉంటే బిజెపి పదకొండేళ్లలో వాటిని 22 కు పెంచిందని కాంగ్రెస్ హయాంలో జాతీయ రహదారులు 91,287 ఉంటే వాటిని 1,78,603 కు పెంచిందని రైల్వే మార్గం 22,048 ఉంటే 55,198 కిలోమీటర్ల మేర నిర్మించిందని, విద్యుత్ సౌకర్యం దేశవ్యాప్తంగా 40 శాతం ఉంటే ఇప్పుడు 95 శాతం కి పెరిగిందని పదకొండవ స్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ 4వ స్థానంలోకి వచ్చిందని దానిని 3వ స్థానంలోకి తీసుకురావడమే లక్ష్యంగా మోదీ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి తోడేటి గట్టయ్య ఉపాధ్యక్షులు కోట మల్లేశం సీనియర్ నాయకులు తడగొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.




## సింగరేణి హై స్కూల్ కళ్యాణిఖని స్వర్ణోత్సవాల థీమ్ సాంగ్ ఆవిష్కరణ




**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం జూన్ 19** సింగరేణి ఎయిడెడ్ హై స్కూల్, కళ్యాణిఖని తన 50 సంవత్సరాల సేవా ప్రస్థానాన్ని ఘనంగా జరుపుకుంటున్న సందర్భంలో.. స్వర్ణోత్సవాల ప్రత్యేక థీమ్ సాంగ్ను ఆవిష్కరించారు. మందమర్రి ఏరియాలోని పాఠశాల ప్రాంగణంలో ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.ఈ థీమ్ సాంగ్ పాఠశాల శ్రద్ధ,సేవా నిబద్ధత,విద్యా పరంపరలపై విద్యార్థులలో గౌరవ భావనను పెంపొందించేలా రూపొందించ బడిందని నిర్వాహకులు తెలిపారు.ఈ థీమ్ సాంగ్ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా హాజరైన మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్,పాటను విడుదల చేసి మాట్లాడుతూ,ఈ థీమ్ సాంగ్ ద్వారా,సింగరేణి విద్యా సంస్థల లక్ష్యాలు, విద్యార్థుల ఆకాంక్షలు మరియు విద్యా మార్గదర్శకత ప్రతిబింబించబడుతున్నాయి అని, అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో..ఎస్ సి ఈ కార్యదర్శి గుండా శ్రీనివాస్,జాయింట్ సెక్రటరీ కే.సునీల్ కుమార్, పాఠశాల కరస్పాండెంట్ ఎస్.శ్యాంసుందర్, ప్రధానోపాధ్యాయులు జె.పురుషోత్తం ఉపాధ్యాయులు, విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఇది ప్రభుత్వ హత్య




భారత మాత నిజమైన ప్రజాస్వామ్య నాయకుడిని హత్య చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ అమిత్ షాలు,

నక్సలైట్ ఉద్యమ నాయకులను హత్యలు చేసి విప్లవ ప్రజా పోరాటాలను ఆపడం ఎవరి తరం కాదు !

యుద్ధ నీతి అంతర్జాతీయ యుద్ధ న్యాయ సూత్రాలను తుంగలో తొక్కుతున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రంలో కొనసాగుతున్న ఎన్డీఏ కూటమి భాగస్వామ్య పక్షాలు !

అనారోగ్యంతో బాధపడుతూ చేతికి చిక్కిన ఉద్యమ నాయకులను 24 గంటల్లో కోర్టులో హాజరు పరచాలని రాజ్యాంగ నియమాలు సూత్రాలు , ఆర్టికల్స్ చెబుతున్నప్పటికీ కేంద్రంలో ఉన్న ఎన్డీఏ కూటమి రాజ్యాంగ విలువలు తుంగలో తొక్కుతూ అనారోగ్యంతో బాధపడుతున్న మావోయిస్టు పార్టీ నాయకత్వాన్ని అరెస్టు చేసి ఘోరాతి ఘోరంగా టెన్ డిగ్రీ హింసా ప్రయోగించి కొట్టి కొట్టి చంపుతున్న భారత ఫాసిస్టు దుర్మార్గమైన బిజెపి ప్రభుత్వం. !

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు లెని నీస్టు మావోయిస్టు పార్టీ అత్యున్నత కమిటీ అయినా కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ గాజర్ల రవి గణేష్ ఉదయ్ మరణం , భారత అశేష శ్రామిక వర్గ ఆదివాసి దళిత పేద మధ్య తరగతి ప్రజలకు ప్రధానంగా భారతదేశంలో మహిళలకు తీరని లోటుగా మనం భావించాలి !

గ్రామంలో ప్రాథమిక పార్టీ సభ్యత్వం పొందిన నుండి నేటి వరకు ఆమర వీరుడు

గణేష్ విప్లవ జీవితం 40 సంవత్సరాలు సుదీర్ఘ కాలంలో భారత ప్రజల పక్షాన భారత సాయుధ విప్లవోద్యమం లో ఉక్కు క్రమశిక్షణ బోల్షి విక్ స్పిరిట్ కలిగి ఉద్యమంలో నిలబడి భారత విప్లవోద్యమాని ఉద్యమాన్ని ముందుండి నడిపించాడు కామ్రేడ్ ఉదయ్ !

భారత దళారి నిరంకుశ కార్పొరేట్ దోపిడి పాలకవర్గాలు గణేష్ అన్న తలకు కోటి రూపాయల వేల కట్టిన ఆ కోటి రూపాయలు డబ్బులు ప్రజల ముద్దుబిడ్డ ధైర్యం సాహసాలు గణేష్ అన్న సిద్ధాంతం ముందు అవి గణేష్ కాలుగోటికి పనికి రాలేదు !

తెలుగు రాష్ట్రాలలో భారతదేశంలో మావోయిస్టు ప్రతిపాదిస్తున్న సమస్యలు చర్చల రూపంలో రాజ్యాంగంలో ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారం చేద్దామని దేశంలో మేధావి వర్గం పౌర హక్కుల సంఘాలు మానవ హక్కుల సంఘాలు రైతు సంఘాలు సామాజిక కార్య కర్తలు భారత్ బచావో విరసం విప్లవ రచయితల సంఘం ప్రజలందరూ కేంద్ర ప్రభుత్వాన్ని ఎంత ప్రతిపాదించిన చర్చలు చర్చిల విషయం చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోవడం లేదు చర్చలకు ఒప్పుకోవడం లేదంటే ప్రజల అభివృద్ధి ప్రజలకు భూమి విద్య వైద్యం విషయంలో కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి ఇష్టం లేదని బహిర్గతమైంది !

ఎన్డీఏ కూటమి మొండివైఖరి మారకపోతే ఏదో ఒక రోజు శ్రీలంక బంగ్లాదేశ్ దేశ అధ్యక్షులకు పట్టిన గతే ఇండియా కూటమి నాయకులకు తప్పదు. అని దేవన్న ఒక ప్రకటనలో అన్నారు.

## ఆరోపణలు నిరూపించండి రాజకీయాలనుంచి తప్పుకుంటా

**సికింద్రాబాద్ :** కాళేశ్వరం కమిషన్ విషయంలో తనపై బురద చల్లడం సరికాదని,తనపై వచ్చిన ఆరోపణలు నిజమని నిరూపిస్తే రాజకీయాల నుండి తప్పుకుంటానని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.కాళేశ్వరం లో అవినీతి జరిగిందనే అంశంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని, అప్పటి మంత్రివర్గ ఉప సంఘం లో తనతో పాటు మరో ముగ్గురు మంత్రులు కూడా ఉన్నారని వారికి అన్ని వాస్తవాలు తెలుసని అన్నారు.బనకచర్ల పై ఆనాడే తాను మాట్లాడానని ఉమ్మడి రాష్ట్రంలో అసెంబ్లీ లో కొట్లదిందే తానని తెలిపారు.కాళేశ్వరం కమిషన్ విచారణ త్వరగా పూర్తి చేస్తారన్న నమ్మకం తమకు లేదని,రిపోర్ట్ ఇస్తారనేది కూడా లేదన్నారు.వెంటనే సిబిఐ విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. దమ్ముంటే విచారణ ముగిసిన అనంతరం వచ్చే రిపోర్టు ఆధారంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో భాజాపా కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకం కాదని, అవినీతి జరిగితే కూడా ఉపేక్షించేది లేదని అన్నారు. కాళేశ్వరం కేసీఆర్ నిర్మించింది కాదని జల యజ్ఞంలో భాగంగా ప్రాణహిత చేవెళ్లను రీడిజైన్ చేశారని అందులో 3 బ్యారేజీలు మాత్రమే కొత్తగా నిర్మించాలని వెల్లడించారు. ఈనెల 22 న 11 సంవత్సరాల భాజాప పాలనపై ఛాయాచిత్ర ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ హాజరుకానున్నట్లు తెలిపారు.

## కిల్ సెల్ ఎనీమియాపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

**జగిత్యాల :** సికిల్ సెల్ ఎనిమియా వ్యాధి పై ప్రతి ఒక్కరు అవగాహనా పొందాలని ఆదిశగా మన ప్రయత్నాలు సాగాలని జగిత్యాల జిల్లా ఉప వైద్యాధికారి డా. ఎన్. శ్రీనివాస్ కోరారు. గురువారం ప్రపంచ సికిల్ సెల్ ఎనీమియా నివారణ దినోత్సవం పురస్కరించు కొని జగిత్యాల గవర్నమెంట్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా జన్యుపరమైన వ్యాధి అని దీనిపైన ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ముందస్తు పరీక్షల ద్వారా గుర్తినీచి చికిత్స చేయడం అత్యవసరం అని ఆయన తెలిపారు. మామూలుగా ఎర్ర రక్త కణాల జీవితకాలం 100 నుంచి 120 రోజులని కానీ సికిల్ సెల్ ఎనీమియా బాధితులలో ఎర్ర రక్త కణాల ఆకారము కొడవలి లాగా వంపు తిరిగి ఉంటుంది అవి చిన్న రక్తనాళాల గుండా ప్రవహించినప్పుడు ఒత్తిడికి తట్టుకోలేక 10 నుంచి 20 రోజులలో కణాలు చనిపోతాయని తెలిపారు. అందువలన పేషెంట్లకు వారి కుటుంబ సభ్యులకి సంబంధించిన లేదా సేమ్ బ్లడ్ గ్రూప్ కు సంబంధించిన రక్త కణాలను డైరెక్ట్ గా ఎక్కించడం జరుగుతుందన్నారు.

## ఆర్టీసీ బస్సు ప్రారంభించి నడిపిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి నుండి గట్టుప్పలపల్లి రాంపూర్ మీదుగా తలకొండపల్లి వరకు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సును కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గురువారం జెండా ఊపి ప్రారంభించారు అనంతరం బస్టాండ్ ఆవరణ నుంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు ఆర్టీసీ బస్సులు నడిపి స్థానిక నాయకుల్లో ఉత్సాహం నింపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారందరికీ రవాణా సౌకర్యం కల్పించేందుకు తగిన కృషి చేస్తామని ఆయన అన్నారు పల్లెకు ఆర్టీసీ బస్సులు నడిపి ప్రజల సంక్షేమ విదంగా ముందుకు సాగుతామని అన్నారు అదేవిధంగా మహిళలందరి కీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం జరిగింది అనీ ఆయన పేర్కొన్నారు సంక్షేమ పథకాలను ప్రజలందరికీ చేరేవేసి బాధ్యత ప్రభుత్వానీది ఆయన పేరుతున్నారు ఈ కార్యక్రమంలో, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి, రేణు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి హరి మోహన్ రెడ్డి మాజీ జెడ్పిటిసిలు ఎంపిటిసిలు ఎంపీపీలు సర్పంచులు మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## హెల్పింగ్ హాండ్స్ ద్వారా పదివేల ఆర్థిక సహాయం అందజేత.



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** కమాన్ పూర్ మండలం పేరపల్లి గ్రామం చెందిన నూనె నాగరాజు కుటుంబానికి 10,000రూపాయల ఆర్థిక సహాయాన్ని హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్ ద్వారా గురువారం అందజేయడం జరిగింది. నాగరాజు ఆరోగ్య సమస్యతో హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చేరారు. నిరుపేద అయిన నాగరాజు కూలినాలు చేసుకొని జీవిస్తున్నాడు. ఇటీవల అతనికి మెదడులో గడ్డ కట్టడంతో హైదరాబాద్లోని నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ లో చేరాడు. ఆర్థిక స్థోమత లేని నాగరాజు కుటుంబ సభ్యులు హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్ ను సంప్రదించగా ఆయనతోపాటు ఆయన మిత్రులు పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఆయన సోదరుడు నరేష్కు అందజేశారు. మేడ గోని విజయ్, మల్యాల రమేష్ గౌడ్, సయ్యద్ జాకీర్, చెన్నూరి అవిలాష్, మల్యాల నరేష్, జబ్బార్ ఖాన్ సయ్యద్ నజీబ్ , సలీం ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## కమాన్ పూర్ లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు




**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ కమాన్ పూర్ :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల ఆవరణలో గురువారం భారత బావి ప్రధాని, కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ బర్త్ డే కేక్ ను కాంగ్రెస్ నాయకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వైద్యశాలలోని రోగులకు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగు సత్యనారాయణ గౌడ్, ఎండి.ముస్తాక్, గడప కృష్ణమూర్తి, పిల్లి శేఖర్, దాసరి గట్టయ్య, గుంజపడు రవి, మల్యాల మహేష్ గౌడ్, గెల్లి లింగయ్య, కాల్వ ఓదెలు, బోనాల సత్యం, పిట్టల తిరుపతి, గోడిసెల స్వామి, మల్యాల చిన్న తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## వంద రోజుల ప్రణాళిక కార్యాచరణను విజయవంతం చేయాలి

**రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి**




**అగ్నిధార న్యూస్,( రామగుండం):** వంద రోజుల ప్రణాళిక కార్యాచరణను విజయవంతం చేయాలని రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి విజ్ఞప్తి చేశారు.వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక ఐ ఇ సి కార్యకలాపాల్లో భాగంగా తడి చెత్త,పొడి చెత్త ఇంటి వద్దనే వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించడం,చెత్త రీ సైకిలింగ్,ప్లాస్టిక్ నిషేధం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి కుడ్య చిత్రాలను(వాల్ ఆర్ట్) వేసే పనులు గురువారం ఎమ్మెల్యే కార్యాలయం ప్రహరీ గోడకు వేసిన కుడ్య చిత్రాలను రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి పరిశీలించారు.ఆనంతరం అక్కడే మున్సిపల్ సిబ్బంది,మెప్మా ఆర్ పి లతో వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతం చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సానిటరి ఇన్స్పెక్టర్ కుమార స్వామి ఎన్విరా న్మెంటల్ ఇంజనీర్ మధుకర్,వార్డు అధికారులు,అసిస్టెంట్లు,జవాన్లు,మెప్మా ఆర్ పి లు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం పాతకోటతండా గ్రామ పంచాయతీలో సభావత్ లక్ష్మణ్ అనారోగ్యంతో బాధపడుతు మరణించడం జరిగింది. తండా నాయకుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ప్రగడ సానుభూతి తెలియచేస్తు తన ట్రస్టు నుంచి 3000 రూపాయలు అందజేశారు, అనంతరం మాజీ అమనగల్ మార్కెట్ చైర్మన్ నల్లాపురం శ్రీనివాస్ రెడ్డి ప్రగడ సానుభూతి తెలియజేస్తూ 3000 రూ,,లు తండ నాయకుల ద్వారా అందించడం జరిగింది అదే విధంగా శ్రీ సేవాలాల్ మహారాజ్ సేవా ఫౌండేషన్ పాతకోటతండా ద్వారా 3000 రూపాయలు అందజేశారు. మొత్తం కలిపి 9000 రూపాయలు తండా నాయకులు మాజీ సర్పంచ్ అలివేలు జీర్య నాయక్,ఫౌండేషన్ ప్రెసిడెంట్ మోహన్, వైస్ ప్రెసిడెంట్ కే వెంకటేష్,మరియు ఫౌండేషన్ సభ్యులు తదితరులు అందరు పాల్గొన్నారు.

## అసంపూర్తి మరుగుదొడ్లు విద్యార్థుల ఇబ్బంది



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం మార్చాల ప్రాథమిక పాఠశాలలో మూత్రశాలలు, మరుగుదొడ్లు లేకపోవడంతో బాలికలతో పాటు, మహిళా ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలకు చెందిన పాత మూత్రశాలలు, మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరడంతో రెండు సంవత్సరాల క్రితమే వాటిని మూసి వేసారు. అప్పటి నుండి పాఠశాలలో మరుగుదొడ్లు లేక పోవడంతో బాలికలతో పాటు, మహిళా ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 2023 సంవత్సరంలో మన ఊరు - మన బడి పథకంలో భాగంగా మార్చాల ప్రాథమిక పాఠశాల మరుగుదొడ్ల నిర్మాణనికి 7.8 లక్షల నిధులు మంజూరు చేశారు.పనులను అప్పటి ప్రజాప్రతినిధులు ప్రారంభించినప్పటికి పనులు మధ్యలోనే నిలిపి వేశారు. పాత మరుగుదొడ్లు లేక, కొత్తవి అసంపూర్తిగా నిర్మాణ పనులు ఉండడంతో విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్లే నిర్మాణ పనుల్లో జాప్యం జరుగుతోందని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్లను నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డొకూరి ప్రభాకర్ రెడ్డి**




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండల కేంద్రంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణలో టపాకాయలు పేల్చి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ భావితరాలకు స్ఫూర్తిగా నిలిచిన రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను జరుపుకోవడం సంతోషకరంగా ఉందని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధానినీ చేసేందుకు తగిన కృషి చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు. మోహన్ రెడ్డి ఓంకారం, రంగారెడ్డి, రవీందర్, అజీమ్ , మాజీ ఎంపిటిసి రాములు,బోల్ల యాదగిరి ముదిరాజ్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజేందర్ నాయక్, మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, మాజీ ఎంపీటిసి యాదయ్య, హరి మోహన్ రెడ్డి, చిత్తరంజన్, రాజేష్, నరసింహ, పాండు, మల్లేష్, గిరిధర్ రెడ్డి, వెంకటేష్, జనార్ధన్ వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, వెంకటయ్య, హరే కిషన్, భాను, ప్రవీణ్ రెడ్డి, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు చిత్తరంజన్ దాస్ జన్మదిన సందర్భంగా ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ ట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, భూపతి రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పరుషపాకుల శేఖర్ బ్లాక్ కాంగ్రెస్ బీసీ విభాగం ఉపాధ్యక్షులు సైదులు యాదవ్ మైనార్టీ నాయకులు హస్సన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాండురంగారెడ్డి, భాస్కర్, జంగయ్య, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, గుమ్మకొండ మహేందర్, మేకల స్వామి, పవన్, పరుశురాములు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు విద్యార్థులకు క్రీడా పోటీలు

**- పోటీలను ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



**అగ్నిధార న్యూస్ మంథని :** తెలంగాణ లోని స్పోర్ట్స్ స్కూల్స్ లో ప్రవేశాలకు మంథని క్రీడా మైదానం లో నిర్వహించిన క్రీడా పోటీలను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ గురువారం ప్రారంభించారు. హకీమ్ పేట, కరీంనగర్, ఆదిలాబాద్ లో ఉన్న స్పోర్ట్స్ స్కూల్స్ లో ప్రవేశాలకు కొరకు మండల విద్యాధికారి దాసరి లక్ష్మి ఆద్వర్యంలో అర్హులైన విద్యార్థులకు పలు పోటీలను నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ పోటిల్లో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో ఈ నెల 25,26వ తేదిల్లో పోటీలు ఉంటాయని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం వెలికి తీసి శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం ఈ పోటీలు నిర్వహిస్తుందని పోటిల్లో 20మంది పోల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సురేష్ కుమార్, మంథని మండల కోఆర్డినేటర్ కొమురోజు శ్రీనివాస్, దొమ్మటి రవి, అవధానుల మాధురి, సమ్మయ్య, సీఆర్పీలు మల్లన్న, సుప్రజ, రాధిక, స్వప్న,తదిరరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారలబుల్ ట్రస్ట్ భరోసా

**ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం కోరంతకుంట తండ నిరుపేద కుటుంబానికి చెందిన చరణ్ నాయక్ ( 9వ తరగతి) మరియు చింటు(10 వ తరగతి) అనే విద్యార్థులను ఇద్దరి అన్నదమ్ములకు తండ్రి లేకపోవడంతో చదివించే బాధ్యతను ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తలకొండపల్లి మాజీ జెడ్పీటిసి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ 8 వ 9 వ తరగతి గత సంవత్సరం కూడా చదివించడం జరిగింది. విద్యార్థుల కుటుంబంలో ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా ఈ సంవత్సరం కూడా పై చదువుల కొరకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆమనగల్ ప్రజ్ఞ స్కూల్లో ఉప్పల వెంకటేష్ చదివిస్తున్నారు మరియు కల్వకుర్తి మండలం తిమ్మరాసి పల్లి గ్రామనికి చెందిన కే ప్రశాంత్ 9 వ తరగతి తండ్రి లేని ముగ్గురు విద్యార్థులకి ఈ సంవత్సరం చదువులకు కూడా బాధ్యత తీసుకొవడం జరుగుతుందని భరోసా కల్పించిన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్ విద్యార్థుల కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మాజీమంత్రి చిత్తరంజన్ దాస్ కు శుభాకాంక్షలు తెలిపిన యువజన కాంగ్రెస్ నాయకులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**కల్వకుర్తి పట్టణంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ మంత్రి వర్యులు జక్కుల చిత్తరంజన్ దాస్ జన్మదినం సందర్భంగా ఆయన నివాసంలో మర్యాదపూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు పవన్ వాల్మీకి,శశి గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దైవానందం,అంజి, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ

**ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మున్సిపాలిటీలోని 8వ వార్డు,19వ వార్డుల నందు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లని పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బావండ్ల మధు, మాజీ కౌన్సిలర్లు సాదిక్ ,తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు దారమోని గణేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోపాల్,కృష్ణ, శేఖర్, మున్సిపల్ పెద్దలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు యాజమాన్యాల ఫీజు దోపిడిని అరికట్టాలి

**జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్.**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో, జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ విద్య పేరుతో పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మలచుకొని అధిక ఫీజులు వసూలు చేస్తూ పాఠశాలలోనే పుస్తకాలను ,యూనిఫామ్ లను అమ్ముతూ డబ్బులను దండిగా సంపాదిస్తున్న ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలపై చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడైనా కళ్ళు తెరిచి ప్రతి పాఠశాలను తనిఖీ చేసి విద్యా ప్రమాణాలు పాటించే విధంగా తరగతి గదుల వసతులు సరిగా లేని పాఠశాలలను రద్దు చేయాలని గణేష్ అన్నారు.విద్యను బోధించే ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుల విద్యార్హతను చూడాలి, పాఠశాల విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి, సామర్థ్యం లేని బస్సులను నడుపుతున్న ప్రైవేటు బస్సులను సీజ్ చేసి ఆ పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలని గణేష్ డిమాండ్ చేశారు.విద్యారంగం పైన కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ సర్కార్ కి చిత్తశుద్ధి ఉంటే వెంటనే విద్యాశాఖ మంత్రి నియమించాలి.అదేవిధంగా బకాయి పడ్డ ఫీజు రియంబర్స్మెంట్ ని విడుదల చేయాలి నేడు ఒక్కొక్క కళాశాలలో ఫీజు రియంబర్స్మెంట్ కోట్ల రూపాయలు పెండింగ్ పడడంతో విద్యా వ్యవస్థ నాశనం అయిందని.అక్కడ ఉన్నటువంటి అధ్యాపకులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితికి కళాశాలలో దిగజారాయని ప్రభుత్వం వెంటనే పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ ని విడుదల చేసి విద్యావ్యవస్థను కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని గణేష్ కోరారు.గురుకుల సామర్థ్యాలు పెంచి, మంచి నాణ్యమైన భోజనాన్ని వసతులను కల్పించాలని, గురుకులల్లో చదువుతున్న విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్న వారిలో మనోధైర్యాన్ని నింపాలని దారమోని గణేష్ డిమాండ్ చేశార.వృత్తి విద్య పేరుతో నైపుణ్యాన్ని నింపుతామని శంకుస్థాపన చేసి ఇప్పటికీ మొదలు కాకపోవడం ఏంటని దారమోని గణేష్ ప్రశ్నించారు. ఇకనైనా అధికారులు చొరవ తీసుకొని వెంటనే పాఠశాలలు తనిఖీలు నిర్వహించాలని లేకుంటే తెలంగాణ జాగృతి, బి ఆర్ ఎస్ వి పక్షాన విద్యారంగం పైన దీక్షలు చేపడతామని దారమోని గణేష్ ప్రకటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా ఉపాధ్యక్షులు శేఖర్ గౌడ్, పెరుమాళ్ళ కృష్ణ , పరశు రాములు, సైదులు,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధుల నియంత్రణకు చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి.**

**ప్రభుత్వ ఆసుపత్రిలో బయట మందులు, పరీక్షలు రాయవద్దు.**

**వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డయేరియా నియంత్రణ పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, జూన్-19:**-సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డయేరియా నియంత్రణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. 5 సంవత్సరాల లోపు పిల్లలకు డయేరియా నియంత్రణ పై తీసుకునే చర్యల గురించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు చిన్నప్పటి నుంచి వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు శుభ్రంగా కడుక్కుని ఉండటం నువ్వంటే అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. డయేరియా నియంత్రణ పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.రాబోయే 3 నెలల పాటు పారిశుధ్య నిర్వహణను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పారిశుద్ధ్య కమిటీలలో వైద్య శాఖ సిబ్బంది భాగస్వామ్యం చేయాలని అన్నారు. ఆశా కార్యకర్తల దగ్గర అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం గ్రామాలలో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని, డ్రైనేజీలలో ఆయిల్ బాల్స్ వేయాలని అన్నారు. ప్రభుత్వ గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్ లలో ఒకరికి ఆరోగ్యం పాడైతే మిగిలిన పిల్లలకు కూడా త్వరగా వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున, వైజాగ్ అధికారులు వారి పరిధిలో ఉన్న హాస్టల్స్ ను రెగ్యులర్ గా విజిట్ చేయాలని అన్నారు.ప్రతి శుక్రవారం గ్రామంలో 30 ఇండ్లు తిరిగి పూర్తి స్థాయిలో డ్రై డే పాటించేలా చూడాలని, గ్రామాలలో రెగ్యులర్ గా ఫాగ్గింగ్ చేయాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు బయట మందులు, పరీక్షలు రాయడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. రామగుండం ప్రాంతంలో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరింత సమర్థవంతంగా వైద్య సేవలు అందించాలని అన్నారు. క్రిటికల్ కేసులనం గోదావరిఖని జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేయాలని అన్నారు. ఎన్.సి.డి సర్వే ద్వారా షుగర్ బిపి ఉన్న ప్రజలను గుర్తించి వారికి ప్రతినెల మందులు అందించాలని, డయాబెటిస్ ను తేలికగా తీసుకుంటే వచ్చే నష్టాలను ప్రజలకు వివరించాలని అన్నారు. టీబి పేషెంట్ లకు ప్రతి నెలా మందులు, పౌష్టికాహారం కోసం స్వచ్ఛంద సంస్థల ద్వారా కిట్ లను అందించాలని అన్నారు. జూన్ 25 నాటికి జిల్లాలోని అన్ని మండలాల్లో ఆర్.ఎం.ఓ లు సీజనల్ వ్యాధులకు అందించాల్సిన వైద్యం పట్ల సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రులలో అనుమతులు లేకుండా వైద్యులు, నర్సు, ఏఎన్ఎం గైర్హాజరు కావడానికి వీలు లేదని అన్నారు. విధులకు సకాలంలో హాజరు కావాలని, సమయ పాలన పాటించాలని అన్నారు.వైద్యశాఖ అధికారులు స్థానిక సంస్థల అధికారులతో సమన్వయం చేసుకుంటూ గతంలో అధికంగా కేసులు వచ్చిన ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి భాద్యత

**రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్**




**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి భాద్యత అని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు.గురువారం రామగుండం కార్పొరేషన్ లో జరిగిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.15వ ఆర్థిక సంఘం టైడ్ నిధులు రూ.30 లక్షల అంచనా వ్యయంతో కొనుగోలు చేసిన జె సి బి మినీ ఎక్స్ కవేటర్ యంత్రాన్ని కమిషనర్ అరుణ శ్రీ తో కలిసి ప్రారంభించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నగరాన్ని పరిశుభ్రమైన సుందర నగరంగా తీర్చిదిద్దే క్రమంలో నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టడానికి ఆధునిక యంత్రాలు సమకూర్చుకుంటున్నట్లు తెలిపారు.మినీ ఎక్స్ కవేటర్ యంత్రం ద్వారా ఇక ముందు మురుగు నీటి కాలువల్లో పూడిక తీత ప్రక్రియ సులభతరం అవుతుందన్నారు.మౌళిక వసతులైన రోడ్లు,కాలువలు,వీధి దీపాలు,నల్లా కనెక్షన్ లు తదితర పనులు అన్ని డివిజన్లలోనూ చేపట నున్నట్లు చెప్పారు.కమిషనర్ అరుణ శ్రీ నేతృత్వంలో అధికార బృందం అద్భుతంగా పని చేస్తుందన్నారు.త్వరలోనే రామగుండం నగరాన్ని అత్యద్భుతంగా తీర్చి దిద్దుతామని హామీ ఇచ్చారు.కాలువలు,రోడ్లపై చెత్త పడవేయకుండా మున్సిపల్ వాహనాలకు అందించి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్,సానిటరీ ఇన్స్పెక్టర్ కుమార స్వామి మాజీ కార్పొరేటర్ మహంకాళి స్వామి పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం చుక్కపూర్ గ్రామ సమీపంలోని ఏడవేలి గ్రామనికి చెందిన గుదేటి చెనమ్మ గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం చుక్కపూర్ బి ఆర్ ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మలేష్ ద్వారా తెలుసు కొన్న తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉపల వెంకటేష్ వారి కుటుంబానికి ప్రాగడ సానుభూతి తెలుపుతూ 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.మరియు ఆమనగల్ మార్కెట్ మాజీ చైర్మన్ మరియు చుక్కాపూర్ మాజీ ఎంపీటీసీ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి 3,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏడవేలి రైతు గ్రామ కమిటీ అధ్యక్షుడు కృష్ణయ్య, బి ఆర్ ఎస్ నాయకులు రవి, విష్ణు, బాల మలయ్య, వెంకట్,చంద్రయ్య, శ్రీశైలం,మలేష్, రాజు, సుమన్,కృష్ణ,అశోక్,రమేష్, శ్రీకాంత్,సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# వెల్జాల్ గ్రామంలో ఘనంగా రాహుల్ గాంధీ 55 వ జన్మదిన వేడుకలు

మార్కెట్ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి , మాజీ సింగల్ విండో చైర్మన్ అంజయ్య గౌడ్, ఆధ్వర్యంలో గ్రామంలోని బస్టాండ్ లో లోకసభలో ప్రతి పక్షనేత శ్రీ రాహుల్ గాంధీజీ 55 వ పుట్టినరోజు సందర్బంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులచే కేకు కటింగ్ చేయడం జరిగింది.అనంతరం రాహుల్ గాంధీ గారి,వారి కుటంబ సభ్యుల జీవిత చరిత్రను మరియు తెలంగాణాలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం యొక్క పతకాలను ప్రజలకు తెలియ పరిచడం జరిగింది. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి మాజీ సింగల్ విండో చైర్మన్ ఏ అంజయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి ఎం. అంబాజీ, మాజీ ఉప సర్పంచులు వి నర్సింలు అజీజ్, మండల్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, నాయకులు పి. దశరథం ఏ.రవీందర్ గౌడ్, సి లింగం యాదవ్, ఎల్. మల్లేష్, ఎండి నసిర్, చింతకాయల లక్ష్మణ్ పులిజాల విష్ణు, తారద్దీన్ ఇంద్రకంటి రాములు గౌడ్, మోహన్ లాల్, టి రవి, అభిమానులు తదితరులు పాల్గొని జయప్రదం చేయడం జరిగింది.

# భూభారతి చట్టంతో భూ సమస్యలకు సరైన పరిష్కారం




**అగ్నిధార న్యూస్ మంథని :** గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలకు భూభారతి చట్టంతో సరైన పరిష్కారం లభిస్తుందని, రైతులు ఈ చట్టాన్ని ఉపయోగించుకొని లబ్ది పొందాలని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు గురువారం మంథని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో భూ భారతి చట్టం పై రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో తహశిల్దార్ కుమారస్వామి రైతులకు భూ భారతి చట్టం గురించి వివరించారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ధరణి తో పేరుకుపోయిన సమస్యలన్నిటికీ భూభారతి చట్టం చక్కని పరిష్కారం చూపిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు భూభారతి చట్టాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ భూ సమస్యలపై రెవెన్యూ అధికారులకు దరఖాస్తులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అనిల్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది సతీష్, మధుకర్, వరలక్ష్మి, శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బీమన్న స్వామివిగ్రహ ప్రతిష్ట మహెూత్సవంలో పాల్గొన్న మనాలి ఠాకూర్



**అగ్నిధారన్యూస్ రామగుండం**/గోదావరిఖని ఈరోజు పాలకుర్తి మండలంలోని కుక్కల గూడూరు గ్రామంలో ప్రముఖ బీమన్న స్వామి గుడిలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ట మహెూత్సవంలో పాల్గొని ప్రత్యేకపూజలునిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. బీమన్న స్వామి కృప ఆశీస్సులతో రైతులందరూ ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని, పంటలు బాగా పండాలని, వర్షాలు సమృద్ధిగా పడాలని దేవుణ్ణివేడుకున్నారు. దేవాలయ అభివృద్ధి, గ్రామ భద్రత మరియు ప్రజల శ్రేయస్సు కోసం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కృషి చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు, యువకులు, మహిళా సమూహాలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక (8) సంఘాలకు ఒక కోటి రూ. మంజూరు..




**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం జూన్ 19** యూనియన్ బ్యాంకు కళ్యాణిఖని బ్రాంచ్ ద్వారా..మందమర్రి మున్సిపాలిటీ 100 రోజుల ప్రణాళికలో భాగంగా,మెప్మా స్వయం సహాయక (8)సంఘాలకు 1 కోటి రూపాయలు స్థానిక యూనియన్ బ్యాంకు కళ్యాణి ఖని బ్రాంచి ద్వారా..మంజూరు చేయడం జరిగింది. ఇచ్చినటువంటి రుణాలను సద్వినియోగం చేసుకొని . ఆర్థికంగా అభివృద్ధి చెందాలని.వివిధ వ్యాపారాలు చేసుకోవాలని.భవిష్యత్తులో ఇంకా ఎక్కువ ఆర్థిక సహాయం బ్యాంకు ల తరపున చేస్తా మని బ్రాంచ్ మేనేజర్ మహేందర్ సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో..మెప్మా టిఎంసి ఏనుగు,రఘురాం, మెప్మా ఆర్పీలు సంఘ సభ్యురాలు పాల్గొనడం జరిగింది.

# ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన





**ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనల పైన అవగాహన కలిగి ఉండాలి..**
**గోదావరిఖని 1 టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండాలని,పిల్లలకు చిన్నప్పటి నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడం ద్వారా వారు భవిష్యత్తు లో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగుతారు అనే ముఖ్య ఉద్దేశ్యం తో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో రెయిన్ బో ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి ట్రాఫిక్ నియమాలపై ఒక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నప్పటి నుండే పిల్లలలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడం ద్వారా వారు చిన్నప్పుడు నేర్చుకున్న ట్రాఫిక్ నియమాలు, వారి తల్లితండ్రులు, కుటుంబ సభ్యులు పాటించే విధంగా మరియు వారికీ భవిష్యత్తు లో ఉపయోగకరంగా ఉంటాయి అని సీఐ అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసులు నిర్వర్తించే ట్రాఫిక్ విధులను విద్యార్థులకు వివరించడమే కాకుండా, వారితో కలిసి ట్రాఫిక్ నియంత్రణను నిర్వహించారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలు, మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్లకలిగే నష్టాలు, రోడ్ సేఫ్టీ వంటి కీలక అంశాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా ట్రాఫిక్ నియంత్రణ మరియు రోడ్డు భద్రతపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించి సురక్షితంగా గమ్యస్థానాల చేరడం, వాహనదారుల భద్రత రక్షణ పోలీస్ బాధ్యత గా ప్రమాద రహిత ప్రాంతంగా మార్చడం కోసమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్న వాహనదారులను గుర్తించి, వారికి విద్యార్థుల చేత గులాబీ పువ్వులు అందచేసి తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, ట్రాఫిక్ ఎస్ఐ హరి శేఖర్, గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ సిబ్బంది రెయిన్బో స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తు నిర్ణీత వ్యవధిలో పరిష్కరిస్తాం





**పి .ప్రావీణ్య, జిల్లా కలెక్టర్.**

**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** రెవెన్యూ సర్వీసులు వచ్చిన ప్రతి దరఖాస్తు నిర్ణీత వ్యవధిలో పరిష్కరించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. గురువారం నిజాంపేట మండలం రామ్ రెడ్డి పేట గ్రామంలో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సు కు నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి వలన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గత ప్రభుత్వం, రైతులు సాగు చేస్తున్న అసైన్మెంట్ భూములను ఇతర భూములను నిషేధిత జాబితాలో పెట్టడం వల్ల రైతులు బ్యాంకు రుణాలు పొందలేక, ప్రభుత్వ సహాయం అందుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. అలాంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతన రెవెన్యూ చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. ఈ చట్టం వల్లన రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ,గతంలో మాదిరి ఎక్కడో కూర్చుని రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఇక ఉండదన్నారు. ఎవరైనా వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే ముందుగా సర్వే జరిపి నిర్ణీత మ్యాప్ లో హద్దులు పేర్కొంటారని ఆ తర్వాతే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. గ్రామంలో ఉన్న అటవీ రెవెన్యూ వివాదంలో ఉన్న భూముల సమస్యలు పరిష్కరించాలని గ్రామంలో రోడ్డు సమస్యలను కూడా పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కృత నిశ్చయంతో ప్రభుత్వం భూభారత్ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని అన్నారు. భూ భారతి సదస్సులలో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత వ్యవధిలోపు పరిష్కరించనున్నట్లు తెలిపారు. ప్రతి భూ సమస్యకు కలెక్టరేట్కు రావాల్సి వచ్చేదని, భూభారతి చట్టంతో 90 శాతం ఆర్డీవో, తాసిల్దార్ స్థాయిలోనే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. సమస్యలు ఉంటే క్షేత్రస్థాయి విచారణ జరిపి ఇరువర్గాలతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సులు వచ్చిన ప్రతి దరఖాస్తు రెవెన్యూ సిబ్బంది ఆన్లైన్లో నమోదు చేస్తారని ఆన్లైన్లో నమోదు చేసిన దరఖాస్తులను నిర్ణయిత వ్యవధిలో ఆర్డీవోలు, తాసిల్దారులు వారి స్థాయిలోనే దరఖాస్తులను పరిష్కరించనున్నట్లు తెలిపారు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని సూచించారు. అటవీ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత గ్రామ ప్రజలదే అని కలెక్టర్ తెలిపారు. అటవీ భూములు బౌండరీ ఏర్పాటు చేసి కాపాడాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ ఫారెస్ట్ అధికారులతో సర్వే జరిపించి వివాదాల్లో ఉన్న భూముల సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తానని కలెక్టర్ ఈ సందర్భంగా రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పిడి చలపతిరావు నారాయణఖేడ్ ఆర్ డి ఓ అశోక చక్రవర్తి నిజాంపేట తాసిల్దార్, ఎంపీడీవోలు సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన

**ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనల పైన అవగాహన కలిగి ఉండాలి : గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి**

**అగ్నిధారన్యూస్ 8ఇంక్లైన్ కాలనీ** /గోదావరిఖని ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండాలని,పిల్లలకు చిన్నప్పటి నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడం ద్వారా వారు భవిష్యత్తు లో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగుతారు అనే ముఖ్య ఉద్దేశ్యం తో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో రెయిన్ బో ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి ట్రాఫిక్ నియమాలపై ఒక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నప్పటి నుండే పిల్లలలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడం ద్వారా వారు చిన్నప్పుడు నేర్చుకున్న ట్రాఫిక్ నియమాలు,వారితల్లితండ్రులు, కుటుంబసభ్యులు పాటించే విధంగా మరియు వారికీ భవిష్యత్తులో ఉపయోగకరంగా ఉంటాయి అని సీఐఅన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసులు నిర్వర్తించే ట్రాఫిక్ విధులను విద్యార్థులకు వివరించడమే కాకుండా, వారితో కలిసి ట్రాఫిక్ నియంత్రణను నిర్వహించారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలు, మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్లకలిగే నష్టాలు, రోడ్ సేఫ్టీ వంటి కీలక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా ట్రాఫిక్ నియంత్రణ మరియు రోడ్డు భద్రతపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించి సురక్షితంగా



గమ్యస్థానాల చేరడం, వాహనదారుల భద్రత రక్షణ పోలీస్ బాధ్యత గా ప్రమాద రహిత ప్రాంతంగా మార్చడం కోసమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్న వాహనదారులను గుర్తించి, వారికి విద్యార్థుల చేత గులాబీ పువ్వులు అందచేసి తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, ట్రాఫిక్ ఎస్ఐ హరి శేఖర్, గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ సిబ్బంది రెయిన్బో స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కోతులను బోనులో బంధించిన నగరపాలక యంత్రాంగం



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** గోదావరిఖనిలోని సింగరేణి జవహర్ లాల్ నెహూరు స్టేడియంలో వాకర్స్, యోగ, జిమ్ ఇతర వ్యాయామాల కొరకు వచ్చే వారు కోతులను చూసి భయభ్రాంతులకు గురైతున్నారని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అనంతరం అయిన మాట్లాడుతూ... కోతులు రోజు గుంపులు గుంపులుగా స్టేడియంలో మనుషలు మీదకి వచ్చి దాడి చేస్తున్నాయని రామగుండం నగర పాలక సంస్థ అధికార యంత్రాంగనికి ఫిర్యాదు చేస్తే స్పందించి సింగరేణి స్టేడియం లో గత రెండు మూడు రోజులుగా స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి కోతుల బేడద తీర్చడానికి బొన్లు ఏర్పాటు చేసి అందులో బంధించి అడవులకు తరలిస్తున్నందుకు నగర పాలక సంస్థ అధికార యంత్రాంగనికి మద్దెల దినేష్ ధాన్యవాదాలు తెలిపారు. అలాగే డివిజన్లలో కూడ ఇండ్ల మీదకు వచ్చి ప్రజలను వానరులు భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని, డివిజన్ల లో కూడా స్పెషల్ డ్రైవ్ చెప్పట్టాలని దినేష్ అధికారులకు సూచించారు.

## రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ గోదావరి ఖని పట్టణ అధ్యక్షులు తిప్పరపు శ్రీనివాస్ఆధ్వర్యంలోఆల్ ఇండియా కాంగ్రెస్ సిడబ్ల్యుసి మెంబర్ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాస్తాపూర్ హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ... కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి పేద ప్రజలకు కష్టనష్టాలు తెలుసుకొని చదువుకునే విద్యార్థులు ఏ విధంగా ఆత్రుతపడుతున్నారు అన్ని విభాగాల వర్గాల వారికి కలుస్తూ భారతదేశంలో పేద బలహీన వర్గాల వాళ్ళు బహుజనులు ఈ దేశానికి అత్యున్నత స్థాయిలో ఉండాలని బీసీ రిజర్వేషన్ ఎస్సీ రిజర్వేషన్లు చేయాలని చెప్పి దేశానికి ఒక నమ్మకం ఒక నాయకునిగా ఆల్ ఇండియా కాంగ్రెస్ సిడబ్ల్యుసి మెంబర్ దేశంలో ప్రతిపక్ష నాయకుడిగా నిరంతర పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ అని తెలిపారు. ఏదైతే రాహుల్ గాంధీ ఆశయాలు ఉన్నాయో పేద ప్రజలకు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు తీసుకుపోవడం తెలంగాణనురేసింగ్ తెలంగాణగా వారి యొక్క సూచనలతో రాష్ట్రానికి అగ్రగానిగాతీసుకువెళ్లేముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు నాయకత్వంలో ప్రాంతానికి అభివృద్ధి చేస్తూ ప్రజా సంక్షేమ పథకాలు ప్రతి పేదవారికి అదే విధంగా చేస్తున్నాం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్స్టేషన్లు ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** శారదా నగర్ మరియు రామ మందిర్ ఏరియాల్లో విద్యుత్ సరఫరా మెరుగుపరచడానికి, రూ. రెండు కోట్ల 40 లక్షల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ సబ్స్టేషన్లుఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రప్రభుత్వంముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డిప్రతి ఒక్కపేదకుటుంబాని దృష్టిలో పెట్టుకొని 2 యూనిట్ల ఉచితకరెంట్అందిస్తున్నారని గతంలో మాటిమాటికి కరెంటు పోతూఉండేది కానీ తెలంగాణ రాష్ట్ర లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎక్కడ కూడా కరెంటు కోతలు లేకపోవడం వల్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని,ఈసబ్స్టేషన్లలో 8 మెగావాట్ల సామర్థ్యం గల రెండు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రాంతీయ ప్రజలకు నిరవధికంగా,ఒత్తిడిలేని విద్యుత్ సరఫరా అందుబాటులోకిరానున్నదని ఇంతకు ముందు 5 మెగావాట్ల ట్రాన్స్ఫార్మర్ ద్వారా విద్యుత్ పంపిణీ జరుగుతుండగా, ఇప్పుడు 8 మెగావాట్ల ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు వల్ల విద్యుత్ డిమాండ్ను సమర్థవంతంగానిర్వహించేందుకు వీలవుతుంది. ఇది పరిశ్రమలు, గృహాల విద్యుత్ అవసరాలకు పెద్ద ఎత్తున తోడ్పాటుగానిలువ నున్నదని అన్నారు ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం. ఈ సబ్స్టేషన్ల ద్వారా భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ సరఫరా వ్యవస్థను బలోపేతం చేస్తున్నాం,అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ఆటోవాలాను వరించిన ఎంఎంసీ పదవి

**అదిలాబాద్ :** కష్టాన్ని నమ్ముకున్న వారికి ఎప్పటికి నష్టం జరగదని నిరూపించింది ఓ ఆటోవాలా కథ. డబ్బు, హోదా ఉన్న వారికి మాత్రమే కీలక పదవులు దక్కే ఈ రోజుల్లో పార్టీనే నమ్ముకుని.. కష్టకాలంలో జెండా మోసిన ఆ ఆటోవాలను అదృష్టం వరించింది. వివరాల్లోకి వెళితే నిర్మల్ జిల్లా కుబీర్ మండల కేంద్రానికి చెందిన సామాన్య కాంగ్రెస్ కార్యకర్త జి.కళ్యాణ్ గత కొన్నేళ్లుగా ఆటో నడుపుతూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు. కష్టకాలంలోనూ పార్టీ జెండా వదలకుండా నికార్సైన కాంగ్రెస్ సైనికుడిగా కష్టపడ్డాడు. నియోజక వర్గంలో దశాబ్దన్నర కాలంగా కాంగ్రెస్ గెలుపు సాధించకపోయినా పార్టీలు మారకుండా ప్రాణం కంటే ఎక్కువగా పార్టీ ఎదుగుదలకు చెమటోడుస్తూ వస్తున్నాడు.



## బికినీ సూట్‌లో గ్లామర్‌తో మతిపోగొడుతున్న ప్రగ్యా జైస్వాల్



## థగ్ లైఫ్ రిలీజ్ చేయాల్సిందే.. కర్నాటకకు సుప్రీంకోర్టు ఆదేశాలు

న్యూఢిల్లీ: కమల్‌హాసన్ నటించిన థగ్ లైఫ్ సినిమాను కర్నాటకలో రిలీజ్ చేయాల్సిందే అని, అది ప్రభుత్వ బాధ్యత అని సుప్రీంకోర్టు తెలిపింది. ఈ నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఫిల్మ్‌ను రిలీజ్ చేయాల్సిన బాధ్యత రాష్ట్రానిదే అని కోర్టు చెప్పింది. సినిమా రిలీజ్‌ను అడ్డుకుంటామని బెదిరిస్తున్న వారిని నియంత్రించాలని, దీనిపై యాక్షన్ ప్లాన్ రూపొందించాలని సుప్రీంకోర్టు తెలిపింది. జస్టిస్ ఉజ్జల్ భుయాన్, మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. తమిళం నుంచే కన్నడ భాష పుట్టినట్లు ఫిల్మ్ స్టార్ కమల్‌హాసన్ ఇటీవల వ్యాఖ్యలు చేయడంతో వివాదం మొదలైంది. దీంతో అతను నటించిన థగ్‌లైఫ్ సినిమాను కర్నాటకలో రిలీజ్ చేయకుండా అడ్డుకున్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ కమల్‌హాసన్ కోర్టును ఆశ్రయించారు. సుప్రీం చివాట్లతో దిగివచ్చిన కర్నాటక ప్రభుత్వం నిరసనకారులపై చర్యలు తీసుకోనున్నట్లు చెప్పింది. సినిమా రిలీజ్‌ను అడ్డుకుంటున్నవారికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. సుప్రీం తీర్పుతో సంతృప్తి చెందానని, కేసును మూసివేస్తున్నట్లు కమల్ తెలిపారు. కేసు వాదనల సమయంలో కర్నాటక సర్కారు ఇచ్చిన హామీలను ధర్మాసనం ఆలకించింది. ఒకవేళ ఎవరైనా సినిమాను అడ్డుకుంటే వారిపై కర్నాటక సర్కారు తీవ్ర చర్యలు తీసుకుంటుందని సుప్రీం తెలిపింది. ఒకవేళ థగ్‌లైఫ్ సినిమా రిలీజైతే .. థియేటర్లకు రక్షణ కల్పించనున్నట్లు కర్నాటక ప్రభుత్వం కోర్టు చెప్పింది. జూన్ 5వ తేదీన థగ్‌లైఫ్ సినిమా రిలీజ్ కావాల్సి ఉంది. కానీ వివాదం వల్ల కర్నాటకలో ఆ ఫిల్మ్‌ను బ్యాన్ చేశారు.

## యంగ్ హీరో తేజ సజ్జా అరుదైన ఘనత

యంగ్ హీరో తేజ సజ్జా తన సినీ ప్రస్థానంలో అరుదైన ఘనతను సాధించారు. బాల నటుడిగా టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన తేజ.. చూడాలని వుంది, రాజకుమారుడు, కలిసుందాం రా, ఇంద్ర వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాల్లో తన నటనతో గుర్తింపు పొందారు. 2005లో వచ్చిన బోన్సాయ్ చిత్రానికి ఉత్తమ బాల నటుడిగా నంది అవార్డు అందుకుని తన టాలెంట్‌ను నిరూపించుకున్నారు. ఇప్పుడు హీరోగా కూడా అదే స్థాయిలో విశేష గుర్తింపు పొందుతున్నారు. హనుమాన్ చిత్రంతో పాన్ ఇండియా స్థాయిలో అభిమానాన్ని సంపాదించిన తేజ సజ్జా, మరో ప్రతిష్టాత్మక అవార్డు తన ఖాతాలో వేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2014 నుండి 2024 మధ్య విడుదలైన సినిమాలకు గద్దర్ సినీ పురస్కారాలను ప్రదానం చేసింది. అందులో భాగంగా, 2023కి గాను ఉత్తమ ద్వితీయ చిత్రం (బెస్ట్ సెకండ్ ఫిల్మ్) విభాగంలో తేజసజ్జా హనుమాన్ చిత్రం అవార్డును గెలుచుకుంది. బాల నటుడిగా నంది అవార్డు, హీరోగా గద్దర్ పురస్కారం అందుకొని అరుదైన రికార్డు సాధించిన నటుడిగా నిలిచారు. ప్రస్తుతం తేజ మరో సూపర్ హీరో మూవీ మిరాయ్ తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు అద్భుత స్పందన లభిస్తోంది. హనుమాన్ తరువాత తేజ నుంచి వస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



## ఆంధ్రప్రదేశ్‌లో 'కుబేర' టికెట్ ధరల పెంపు




శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం కుబేర. తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. పాన్ ఇండియా వైడ్‌గా ఈ చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సినిమా టికెట్ ధరల పెంపునకు అనుమతి ఇచ్చింది. మల్టీప్లెక్స్, సింగిల్ స్క్రీన్ థియేటర్లలో రూ.75 (జీఎస్టీ అదనం) వరకు టికెట్ ధరలు పెంచుకోవచ్చు. పెరిగిన ధరలను బట్టి చూసుకుంటే.. మల్టిప్లెక్స్‌లలో అయితే రూ. 270, సింగిల్ స్క్రీన్స్‌లలో రూ. 240 వరకు టికెట్ ధర ఉండబోతుంది. ఈ పెరిగిన ధరలు సినిమా విడుదలైన రోజు నుంచి 10 రోజుల పాటు అమలులో ఉంటాయి. దాదాపు 3 గంటల రన్‌టైంతో వస్తున్న ఈ చిత్రంపై తెలుగుతో పాటు తమిళంలో భారీ అంచనాలు ఉన్నాయి.



## అప్పట్లో తెలుగులో ఓ మూవీ.. ఇప్పుడు రీఎంట్రీ ఇస్తానంటున్న బ్యూటీ

ఒకప్పుడు సౌత్ సినిమాలంటే చిన్నచూపు ఉండేది కానీ ఇప్పుడు దక్షిణాది చిత్రాలు దేశాన్నే ఏలుతున్నాయి. ఖండాలు దాటి ప్రపంచ సినిమాను తమవైపు తిప్పుకునేలా చేస్తున్నాయి. అందుకే సౌత్ సినిమాలు చేయడానికి హీరోయిన్లు కూడా నూతన ఉత్సాహం చూపిస్తున్నారు. హిందీ బిగ్‌బాస్ 18 ఫేమ్, హీరోయిన్ యామిని మల్హోత్రా కూడా దక్షిణాదిన రీఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమైంది. దంత వైద్యురాలు అయిన యామిని తెలుగులో చుట్టాలబ్బాయి సినిమాలో ఓ కీలక పాత్ర చేసింది. తాజాగా బాలీవుడ్ బబుల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో యామిని మాట్లాడుతూ.. నేడు సౌత్‌లో చెప్తున్న కథలు ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అక్కడి కథలు, స్క్రీన్‌ప్లే, విజన్ కూడా అన్నీ కూడా ప్రత్యేకంగా ఉంటాయి. బలమైన పాత్రలే ఎక్కువగా కనిపిస్తాయి. కాబట్టి సౌత్‌లోకి మరోసారి ప్రవేశించడానికి ఇదే సరైన సమయం అని నాకనిపిస్తోంది. తెలుగులో, పంజాబీలో చేసిన సినిమాలు రెండూ ఒకేరోజు విడుదలైనప్పుడు చాలా ఎగ్జయిట్ అయ్యాను. అయితే అప్పుడు పంజాబీ సినిమాపైనే ఎక్కువ మొగ్గు చూపాను. ఎందుకంటే ఆ భాష నాకు కంఫర్టబుల్‌గా అనిపించేది. తెలిసినవాళ్లు కూడా ఉండటంతో ఇక్కడ ఎదగడం ఈజీ అనుకున్నాను. భాష అడ్డంకి అనుకున్నాను. కానీ అది నిజం కాదని అనుభవంతో తెలుసుకున్నాను అని యామిని చెప్పుకొచ్చింది. ఈ బ్యూటీ 'చిల్ మార్ నా బ్రో' మూవీతో ఇటీవలే బాలీవుడ్‌లో అడుగుపెట్టింది.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
RNI TITLE CODE:TELTEL/2024/89359 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com